LVPEI
So that all may see
L V Prasad Eye Institute

# అనుభవం...

ఆగస్టు 2018

## మార్పు తెచ్చిన కళ్ళద్దాలు, మాసిక



గండం శశాంక్ స్కూల్లో తన టీచర్లతో, స్నేహితులతో కలిసి ఉండటానికి భయపడుతూ, తన స్కూలు బ్యాగును గట్టిగా పట్టుకుని ఒక మూల కూర్చునేవాడు. చదవడం, రాయడం ఒక సవాలుగా ఉండేది. కళ్ళను ఎప్పుడూ నలుపుతూ ఉండేవాడు. తల్లిదండ్రులు అడిగినప్పుడు తనకు వస్తువులు స్పష్టంగా కనబడటంలేదని చెప్పాడు. వాళ్ళు బాబుని తెలంగాణా తూడుకుర్తిలోని ఎల్విపిఇఐ ద్వితీయశ్రేణి కేంద్రానికి తీసుకువెళ్ళారు. అక్కడ శశాంక్‌కు వక్రీకరణ దోషం, లేజీ ఐ సింగ్రోం ఉన్నాయని నిర్ధారణ జరిగింది. డా రమేష్ కేకున్నయ తన తూడుకుర్తి పర్యటనలో అతనికి కంటిపరీక్ష చేసి, కళ్ళద్దాలు ఇచ్చి, ప్రతిరోజు కొన్ని గంటలపాటు కళ్ళకు మార్చి మార్చి మాసిక పెట్టుకొమ్మని సూచించారు. “సాధారణంగా మాసికను తప్పు కంటికి పెడితే, మమ్మల్ని సరిచేస్తాడు. ఇప్పుడు చదువులో బాగా ముందుకి రావడమేకాక, ఈ మధ్య క్లాసులో ఫస్ట్ వచ్చాడు” అని గర్వంగా చెప్పారు శశాంక్ తండ్రి.

## ప్రాణాంతకమైన కంటిసమస్యను అధిగమించినందుకు ఆనందం

బెంగళూరు ఐటీ నిపుణుడు సర్వన్ అగ్రవాల్‌కు యూవిఐటిస్ ఉన్నదని నిర్ధారణ జరిగింది. అతను సంప్రదించిన డాక్టర్లు సమస్యకు తాత్కాలికంగా చికిత్స చేయగలిగారుకానీ అది పునరావృతమయ్యేది. స్టెరాయిడ్లు అధికమాత్రంలో ఇవ్వడంతో అతని శరీరబరువు పెరిగిపోయి, ముందుగానే ఉద్యోగవిరమణ చెయ్యవలసిన పరిస్థితి వచ్చింది. తన కుటుంబంతో భుబనేశ్వర్‌కు మకాం మార్చిన తరువాత అతను అక్కడి ఎల్విపిఇఐని సందర్శించాడు. డా సౌమ్యవ బసు అతని కంటికి టీబీ ఉన్నదని నిర్ధారించి, వెంటనే సరైన చికిత్స మొదలుపెట్టారు. తరువాతి 18 నెలల కాలంలో అతని స్థితి బాగా మెరుగుపడి, అమెరికాలో ఒక కొత్త ఉద్యోగాన్ని స్వీకరించారు. “నేను ఒక ప్రాణాంతకమవగల వ్యాధిని అధిగమించానని నాకు నేనే నమ్మలేకపోతున్నాను” అంటారు సర్వన్. “తరచుగా కంటి టీబీని గుర్తించడం ఆలస్యమయి, ఏళ్ళ తరబడి రోగులకు పదేపదే స్టెరాయిడ్లను ఇవ్వడంవలన కంటికి మరింత హాని కలుగుతుంది. సర్వన్ లాగా రోగులు బాధపడకుండా మేము ప్రస్తుతం కంటి టీబీ నిర్మాణాన్ని అర్థంచేసుకోవడానికి పరిశోధనలు చేస్తున్నాము” అని ముగించారు డా బసు.



మా 13 ఏళ్ళ బాబు హిమాన్‌కి టెన్నిస్ బాల్ తగిలి కుడికంటికి గాయం అయింది. ఫలితంగా చూపుపోవడం, కన్ను వాచడం జరిగింది. సహజంగానే మేము అధైర్యపడి, ఆందోళన చెందాము. డా జయ్ ఛబ్లానీని సంప్రదించమని మాకు సలహానిచ్చారు. డాక్టర్ల చెరగని చిరునవ్వు, సహాయపడే తీరు మాకవసరమైన ఓదార్పు, ధైర్యాన్ని ఇచ్చింది. సుగమమైన, నిర్దుష్టమైన ఐటీ వ్యవస్థ, వివిధ విభాగాల డాక్టర్లు కలిసి చర్చించి, సమిష్టిగా నిర్ణయాలు తీసుకునే ప్రథ ప్రత్యేకంగా చెప్పుకోవలసినవి. సంస్థ ప్రతి కోణం, అందులో వనరులు, సౌకర్యాలు, అత్యుత్తమ స్థాయి డాక్టర్ల బృందం, సమర్థవంతమైన సహాయసిబ్బందివంటివన్నీ మమ్మల్ని ముగ్ధులను చేసాయి. కంటికి సంబంధించిన ఏ వైద్య సమస్యకైనా ఎల్విపిఇఐపై మనం ఆధారపడవచ్చనే భావం ఎంతో గర్వకారణం, ఉపశమనం! మరింతమంది రోగులకు సేవలనందిస్తూ, వారికి చిరునవ్వు మరియు ఆనందాన్ని అందించండి!

**అమిత్ సాహా** మరియు **కాకలి దాస్‌గుప్త సాహా**